## దేవుడు స్త్రీయా పురుషుడా లేక రెండూనా లేకుంటే ఏదికాదా?

**Key Term Aββα**
Daddy, Papa

**దేవుడు స్త్రీ కాదు పురుషుడు కాదు!**
దేవుడు పాతనిబంధన దినాలలో వున్న కనానీయుల దేవుతలు, భారతదేశములో వున్న హిందూమత దేవుళ్లు, గిరిజనలు కొలిచే దేవతలు, నేడు ఆధునికముగా పూజింపబడే పూర్వీకులు దేవతలు వంటి వాడు కాదు. దేవుడు లింగబేధమునకు అతీతుడు. దేవుడు పొడవటి గడ్డముగల వృద్ధుడని ఆయన కాళ్లు చేతులకు పది వ్రేళ్లు వుంటాయని క్రైస్తవులు నమ్మరు. దేవునికి స్త్రీ అవయమవముల వంటి శరీరము వుండదనేది ముమ్మాటికి వాస్తవం. యోహాను 4:24లో యేసు దీనిని గూర్చి "దేవుడు ఆత్మ" అని ఎంతో స్పష్టత నిచ్చాడు. వాక్యము శరీరాన్ని ధరించినప్పుడు యేసు పురుష రూపాన్ని కలిగి వున్నాడు. ఏదిఏమైనప్పటికి ఆయన నిత్యుడైయున్నాడు. త్రిత్వములో వున్న దేవుడు లింగబేధము లేనివాడై వున్నాడు.

**యేసు ఎందుకు దేవునిని 'తండ్రీ' అని సంబోధించాడు?**
యేసు దేవునిని తండ్రీ అని పిలుచుటలో దేవుడు తన ప్రజలతో కలిగివున్న కుటుంబ సంబంధము ప్రేమ సన్నిహిత సాంగత్యమును ఋజువుచేసేదిగా వున్నది. యేసు ఈ భూమిమీదికి వచ్చినప్పుడు దేవుని పట్ల గౌరపదమైన యూదా ప్రజలు కనీసం ఆయన నామమును నుచ్చరించుటకైనను వ్రాయుటకైనను సాహసించేవారు కాదు. దేవుడు సమీపముగాను అందుబాటులోను వుండేవాడని యూదా బోధకులు బోధించేవారు కాదు. అయితే ఆదికాండము 2వ అధ్యాయములో దేవుడు వారితో కూడా మాట్లాడేవాడుగా నడిచేవాడుగా వుండుటలో అర్థమేమిటి! యేసు దేవునిని తండ్రీ అని పిలుచుటలో ఆయన పురుషుడని చూపించుటకు కాదు గాని దేవుడు వారికి సన్నిహితుడుగాను సమీపముగాను అట్టి సంబంధము వారితో కలిగివున్నాడని ప్రజలు తెలుసుకొనగోరాడు.

దేవునికి స్త్రీ పురుషుల పదజాలము వాడబడినట్టు లేఖనాలు సెలవిస్తున్నాయి. ఎందుకంటే ప్రజలు దేవునిని సరైన విధానములో అర్ధము చేసికొనునట్లు సమాంతర లక్షణాలుగల రూపక లంకారపదాలు వాడబడ్డాయి. దేవుని స్త్రీ పురుషుల క్రియలను గూర్చి (ద్వితీయోపదేశ కాండము 32:18)గమనించండి. "నిన్ను పుట్టించిన ఆశ్రయదుర్గమును విసర్జించితివి. నిన్ను కనిన దేవుని మరచితివి" దేవుడు లింగబేధమునకు అతీతుడై యున్నాడు. అయితే స్త్రీ పురుషుల లక్షణాంశాలు ఆయనయందు ప్రతిఫలించేవిగా వున్నాయి!

**దేవునిని పురుషత్వములో చూపించే వచనాలు:**

- ''నీవు నా తండ్రివి నా రక్షణ దుర్గము అని అతడు నాకు మొఱ్ఱపెట్టును'' (కీర్తనలు 89:26)
- ''మాకు తండ్రివి నీవే ......యెహోవా, నీవే మా తండ్రివి. అనాది కాలము నుండి మా విమోచకుడని నీకు పేరే గదా'' (యెషయా 63:16)

**దేవునిని స్త్రీ స్వాభావికముగా చూపించే వచనాలు:**

- ''ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను'' (యెషయా 66:13)
- ''కోడి తన పిల్లలను రెక్కల క్రింద ఏలాగు చేర్చుకొనునో అలాగే నేనును మీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని'' (మత్తయి 23:37)

**దేవునిని మనము అమ్మా అని పిలవాలా?**

దేవునిని మనము తల్లివలె తలంచకపోతే, దేవుడు ఆ విధంగా బాధ పడుతున్నాడనే సత్యము మనకు అర్ధము కాదు. తల్లి దండ్రులలో కనిపించే శ్రేష్ఠమైన గుణలక్షణాలు దేవుని గుణలక్షణాలను ప్రతిఫలింపచేసేవిగా వున్నాయి. ప్రజలు దేవునిని తండ్రీ అని పిలిచినప్పటికి ఆయనలో ఏ విధమైన మార్పులు వుండవు. ఆయన పురుషత్వమునకు అతీతుడు. ఒకవేళ ప్రజలు దేవునిని తల్లి అని పిలిచినా ఆయనలో ఎట్టి మార్పు వుండదు, ఆయన స్త్రీ తత్వమునకు అతీతుడు. దేవుడు లింగబేధమునకు వేరై ఆత్మస్వరూపిగా ఉన్నాడు. పై ఉదహారణలను గమనించండి. దేవుడు తండ్రిగా పిలువబడేది నామవాచకముగా వున్నది. తల్లిగా పిలువబడుటలో (వంటి, వలె) అనుకరణగా వున్నది. దేవుడు స్త్రీగా లేక పురుషుడుగా కాకపోయినప్పటికి యేసు దేవునిని తండ్రీగా పిలిచిన మాదిరిని మనము గౌరవించవలసినవారమై వున్నాము. ''నేనును నా తండ్రియే ఏకమైయున్నాము'' అని యేసు చెప్పిన మాట ఎలాంటిదో ఊహించగలరా? ఆయన తన శిష్యులకు బోధించుచూ ''పరలోకమందున్న మా తల్లి''.... అని ప్రార్థించమని చెప్పాడా? అదెంతో కలవరపరిచేదిగా వుంటుంది. భాష్యం విషయమై యేసు ఒక పరిమితిని అనుసరించాడని మరచిపోకండి.

**ముగింపు**

దేవుడు తన ప్రజలతో నడవాలని, వారితో సహవాసం చేయాలని, మన అవసరతలు వ్యక్తిగత విషయాలను తెలుసుకోవాలని కోరుచున్నాడు. దేవుడు తన్నుతాను లోకానికి బయలుపరచు కొనుటలో భాషను ఒక ప్రయోగ సాధనముగా వాడుకున్నాడు. కాని దానిని అర్థం చేసికొనక పోవుట వలన దేవుని శక్తియు ప్రేమయు కనమరుగైనాయి. అయితే యేసు దేవుని పరిశుద్ధతను గూర్చి, ఆయన ప్రత్యేఖతను గూర్చి బయలుపరిచాడు. దేవుడు మనతో వ్యక్తిగతముగా ఎల్లప్పుడు ఉండువాడు. కావున మనము సంతోషించి ఆనందించాలి!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?